క్లుప్తంగా

పకడ్బందీగా ఉరుసు ఏర్పాట్లు



దర్గా ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: ఈ నెల 12 నుంచి పాత గుంతకల్లు హజరత్ మస్తాన్‌వలి ఉరుసు సందర్భంగా భక్తాదులకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధికారులకు సూచించారు. గురువారం కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో కలిసి దర్గా పరిసరాల్లో పర్యటించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిలర్ రవీంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీఈ హేమచంద్ర, ఏఈ శ్రీకాంత్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఉరుసుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌ను టిప్పుసుల్తాన్ కమిటీ నాయకులు కోరారు. గురువారం కమిషనర్‌కు కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంబీ.మౌలా, పట్టణ అధ్యక్షుడు దాదాఖలందర్ ఆధ్వర్యంలో సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. సిరాజ్, బషీర్, రంజాన్, అక్రమ్, ఇమ్రాన్, వలి, షఫీ, సంచుల బాషా, శర్మస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభ



పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు

పుట్లూరు: కడవకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నెల 9న నార్పలలో జరిగిన పరుగుపందెంలో గౌరీప్రియ, సుస్మిత, నాగసౌమ్య, రీతిక, గౌరీప్రియ, స్రవంతి, లాంగ్‌జంప్‌లో రాజకుళ్లాయమ్మ ప్రతిభ చూపి బహుమతులు పొందారు. విద్యార్థినులను ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాబున్నీ, పీడీ పక్కీరప్ప అభినందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దూదేకుల సంఘం నాయకులు, మహిళలు

తాడిపత్రి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి షాదీ తోఫా కింద నూర్‌బాషా, దూదేకులకు రూ. లక్ష మంజూరు చేయించడంపై ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని సూర్య హై స్కూల్ ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి తాడిపత్రి వక్ఫ్ బోర్డు కోశాధికారి దూదేకుల బాబయ్య, దూదేకుల మహిళలతో కలసి క్షీరాభిషేకం నిర్వహించారు. బాబయ్య మాట్లాడుతూ గతంలో కల్యాణమస్తు కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.50 వేలు అందుకున్న 227 మందిని అర్హులుగా గుర్తించి మరో రూ.50 వేలు వారి ఖాతాల్లోకి జమ చేయిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు కే.బాబయ్య, దస్తగిరి, పెద్ద హాజీవలి, మస్తాన్‌వలి, ఆశాబీ, పీరమ్మ, శివాని, షేక్ బీ పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నార్పల: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ దివాకర్, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, వెంకటరత్నమ్మ పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం



షేకున్ బీకు నగదు అందజేస్తున్న డీవీ కుమార్

తాడిపత్రి: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆమెకు ఆర్థికసాయం అందించారు. ఇటీవల 5 వార్డులో గడప గడపకూ కార్యక్రమం జరిగింది. వార్డుకు చెందిన షేకున్ బీ తనకు ఆరోగ్యం సరిగాలేదని, వైద్యఖర్చులకు సాయం అందించాలని ఎమ్మెల్యేను కోరింది. ఈమేరకు గురువారం వార్డు ఇన్‌చార్జ్ డీవీ కుమార్ ద్వారా రూ.10 వేల నగదు అందజేశారు.

జగనన్నతోనే స్వర్ణయుగం

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



తంబళ్లపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో స్వర్ణయుగం సాధ్యమని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం తంబళ్లపల్లి, నీలూరులో సర్పంచ్ బెల్లాల ప్రమీలమ్మ, బెల్లాల రమణారెడ్డి, తంబళ్లపల్లి వెంకట్రామిరెడ్డి, హరినాథ్ రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వారికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లో రూ.10వేలు చొప్పున 2, రూ.5వేలు చొప్పున 2 పేద కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చిన సీఎం జగన్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అధికారం కోసం మోసపూరిత హామీలు ఇస్తున్న చంద్రబాబు, సినీ డైలాగ్‌లతో గారడీ చేస్తున్న పవన్‌కు ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం సాధించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్య, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి, జోజోడే కుమార్, సచివాలయ రూరల్ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, అనుంపల్లి సూరి, వెంకటగుప్తా, నెల్లి హనుమంతరెడ్డి, ఓబులేసు, మల్లికార్జున, శివ, ఓబిరెడ్డి పాల్గొన్నారు.



విత్తనాల కిట్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఆలూరు సాంబశివారెడ్డి

ఎస్సీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

బుక్కరాయసముద్రం: ఎస్సీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయ చేసే రైతులకు రూ.10 వేల విలువ చేసే విత్తనాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి చేయూతనివ్వాలనే లక్ష్యంతో ఎస్సీ రైతాంగానికి తోడ్పాటు అందించేలా విత్తనాల కిట్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. శింగనమల నియోజక వర్గంలో 140 మంది రైతులకు రూ.10 వేల విలువ చేసే విత్తనాల కిట్లును అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో వ్యవసాయ పరికరాలను అందజేస్తామన్నారు. వ్యవసాయ మిషన్ సభ్యుడు రాజారాం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సల్మాన్‌రాజ్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయభాస్కర్, సర్పంచ్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పీర్లస్వాముల ఊరేగింపు



పీర్లస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు గ్రామంలో గురువారం పెద్దగరిడి, చిన్నగరిడి పీర్లస్వాముల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వాములను దర్శించుకున్నారు. కడదరగుట్టపల్లి, కొండుపల్లి, అప్పేచర్ల, ఏ.తిమ్మాపురం తదితర చుట్ట ప్రక్కల గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో తరలిరావడం తో క్రిష్టిపాడు పెద్ద గరిడి ప్రాంగణం జన సందోహంగా మారింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శంకర్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బాధితులకు పరామర్శ

కండ్లగూడూరులో హరినాథరెడ్డి అనే కార్యకర్త ఎద్దుదాడిలో తీవ్రంగా గాయపడి కోలుకున్నాడు. ఎమ్మెల్యే హరినాథ్‌రెడ్డి ఇంటికి చేరుకుని ఆరోగ్యంపై ఆరా తీశారు. మాజీ సర్పంచు ఈశ్వరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మంపల్లిలో ఇటీవల అమర్‌నాథరెడ్డి అనే కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

పేదల ఆకలి తీర్చడమే వైవీఆర్ క్యాంటీన్ లక్ష్యం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: నిరుపేదలు, నిరాశ్రయుల ఆకలి తీర్చడమే వైఎస్సార్-వైవీఆర్ క్యాంటీన్ లక్ష్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. మున్సిపల్ ఆఫీసు పక్కన ఎమ్మెల్యే వైవీఆర్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన వైఎస్సార్-వైవీఆర్ క్యాంటీన్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం క్యాంటీన్‌లో ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతి రెడ్డి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ప్రజలకు స్వయంగా భోజనాలను వడ్డించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు. ఈ ఉద్దేశంతోనే ఏడాది క్రితం వైఎస్సార్-వైవీఆర్ క్యాంటీన్‌ను ప్రారంభించి కేవలం రూ.6 కే రోజూ మధ్యాహ్నం సుమారు 350 నుంచి 500 మందికి కడుపు నిండా భోజనాన్ని అందిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్‌ను ప్రజలు సన్మానించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, జెడ్పీటీసీ కదిరప్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజినేయులు, కౌన్సిలర్లు మెహరున్నీసా, కుమారి, చాంద్‌బాష, సుమోబాషా, లింగన్న, కోఆప్షన్‌సభ్యులు, మాజీ కన్వీనర్ ఎద్దుల శంకర్, నూర్‌నిజామి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి ప్రజలకు మంచి జరిగితే సహించలేరా?

- మున్సిపల్ చైర్మన్ జేసీకి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ల ప్రశ్న



మాట్లాడుతున్న కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, చిన్న నాగిరెడ్డి.

తాడిపత్రి: తాడిపత్రి పట్టణ ప్రజలకు మంచి జరిగితే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సహించలేరా అని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ప్రశ్నించారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, ఆకుల చిన్ననాగిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు మంచి జరిగే పనులపై టీడీపీ కౌన్సిలర్లు కౌన్సిల్‌ను బాయ్‌కాట్ చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవతో అమృత్ పథకానికి నిధులు మంజూరయ్యాయన్నారు. వాటి ద్వారా ప్రతి ఇంటికీ కొళాయి ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని, దీని వెనుక మీకు తాడిపత్రి ప్రజలపై ఏమన్నా కక్ష ఉందా అని మున్సిపల్ చైర్మన్‌ను ప్రశ్నించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రతిష్టాత్మకంగా రూ.200లకే దాదాపు 1400 మందికి కుళాయి కనెక్షన్ల మంజూరు చేయించారన్నారు. జేసీ మున్సిపల్ చైర్మన్ అయిన తర్వాత రూ.200 కుళాయిల ఊసే లేదన్నారు. కనీసం రూ.1400 కనెక్షన్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు. జేసీ హయాంలో అండర్ డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు నాసిరకంగా నిర్మించడంతోనే ఇప్పుడు ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజలు అండర్ డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు లీకేజీలతో ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నేత గంగులకుంట కేశవరెడ్డి ఉన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

యల్లనూరు: పంచాయతీ ఉప ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ గురువారం ముగిసింది. జంగంపల్లి సర్పంచు స్థానానికి కోటేశ్వరనాయుడు,కుళ్లాయప్పనాయుడు బరిలో నిలిచారు. పాతపల్లి 6వ వార్డు స్థానానికి భూమిరెడ్డి కేశవరెడ్డి, మహేశ్వరరెడి, బొప్పేపల్లి 3వ వార్డు స్థానానికి మంజులలీలావతి, అంకాలమ్మ బరిలో దిగారు.

శింగనమల: పెరవలి పంచాయతీలోని 6వ వార్డుకు బాలకృష్ణ, వెస్ట్ నరసాపురం పంచాయతీలోని 3వ వార్డుకు పరికూటి చంద్ర నామినేషన్ దాఖలు చేశారని ఎంపీడీఓ నిర్మలాకుమారి తెలిపారు.

యాడికి: యాడికి, రాయలచెరువు, నగరూరు, వెంగన్నపల్లె గ్రామాల్లో 4 వార్డులు సభ్యుల స్థానాలకు గురువారం 3 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. నామినేషన్ల చివరి రోజు వెంగన్నపల్లె 5వ వార్డుకు అఖిల, యాడికి 19వ వార్డుకు బాలనాగమ్మ నామినేషన్ వేశారు. నగరూరుకు 2, వెంగన్న పల్లెకు 2, రాయలచెరువుకు2 , యాడికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి.

గార్లదిన్నె: బూదేడు 9వ వార్డు స్థానానికి గురువారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటలక్ష్మి తెలిపారు. సంజీవపురం గ్రామానికి చెందిన సుంకలమ్మ నామినేషన్ వేశారు.

పుట్లూరు: చెర్లోపల్లి గ్రామ పంచాయతీ ఒకటవ వార్డు స్థానానికి గురువారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు స్టేజ్-1 ఎన్నికల రిటర్నింగ్ అధికారి యల్లమనాయుడు తెలిపారు. నాగలక్ష్మమ్మ, రాజ్యలక్ష్మి నామినేషన్ వేశారన్నారు.

నార్పల: మండల కేంద్రంలోని 8వ వార్డు (జనరల్)కు ఆరుగురు, హెచ్.సోదనపల్లి పంచాయతీలోని మూడో వార్డుకు(ఎస్సీ మహిళ) ఒకరు, అదే గ్రామంలోని 5వ వార్డు (ఎస్సీ జనరల్)కు ఒకరు నామినేషన్ వేసినట్లు ఎంపీడీఓ దివాకర్ గురువారం తెలిపారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి



మొక్క నాటుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం: దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగాలు మరువలేనివి అని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక గాంధీనగర్‌లో 4వ సచివాలయం ఎదుట సర్పంచ్ పార్వతి అధ్యక్షతన ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అమరవీరుల స్ఫూర్తితో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడుతూ యువత దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి సచివాలయంలో 75 మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. వ్యవసాయ మిషన్ సభ్యుడు రాజారాం, ఎంపీపీ సునీత, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, ఏపీఓ పోలేరయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, పూల నారాయణస్వామి, కొండమ్మ, బుల్లే నారాయణస్వామి, ప్రసాద్, సాకే లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మహనీయలను ఎన్నటికీ మరువరాదు

గుంతకల్లు రూరల్: ప్రాణాలకు తెగించి తెల్లదొరలను ఎదిరించిన మహనీయులను ఎన్నిటికీ మరువరాదని ఎంపీడీఓ వెంకటరమణప్ప పేర్కొన్నారు. నాభూమి- నాదేశం కార్యక్రమాన్ని గురువారం కసాపురం, గుండాలతండా, దోసలుడుకి, గుండాల, నరసాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి వారసులకు పురస్కారాలను అందజేశారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని సర్పంచు రామాంజులరెడ్డి అన్నారు. తిరుమలాపురంలో నాభూమి-నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమలాపురం, బుక్కాపురం గ్రామాల్లో శిలాఫలకం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు రాఘవ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నా భూమి- నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎంపీడీఓ తేజోత్స్న ప్రారంభించారు. మొక్కలు నాటి నీరు పోశారు. సర్పంచు సుబ్బమ్మ, తహసీల్దార్ ఉషారాణి, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పామిడి: పామిడి, ఖాదర్‌పేట, ఓబుళాపురం, అనుంపల్లి, దేవరపల్లి, రామరాజుపల్లి, సొరకాయలపేటలో గురువారం నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో మాజీ సైనికోద్యోగులు లక్ష్మినారాయణ, రామానాయుడు, శ్రీనివాసులు, జగదీష్, నాగేశ్వరరావు, షఫీని ఘనంగా సత్కరించారు. నాభూమి- నాదేశం శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, ఈఓ పీ చంద్రశేఖర్, జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కాయల మహేష్, నక్కా సౌభాగ్య, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, సర్పంచ్‌లు సుశీలమ్మ, నారాయణస్వామి, వై సూర్యనారాయణ, డీసీ ముత్యాల్‌రెడ్డి, బీసీ సెల్ రూరల్ కన్వీనర్ ఓబులేసు, నాయకులు శీనా, నక్కా ఓబులేసు, బయపరెడ్డి, దామోదర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పామిడి: కండ్లపల్లిలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. అధికారుల, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

గుంతకల్లు రూరల్: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని తహసీల్దార్ రాము పేర్కొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 90 రోజుల పథకం కింద 6,584 మంది లబ్ధిదారులకు, మరో 1,494 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామన్నారు. దౌర్జన్యంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

తాడిపత్రి: వచ్చే నెలలో పట్టణంలో తలపెట్టిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం స్థానిక రంగప్ప కాలనీలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రలిరావాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగరంగయ్య, రైతు సంఘం నేత నారాయణరెడ్డి, రామాంజి, సురేష్ పాల్గొన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని కర్నూలు రోడ్డు కోళ్లఫారం సమీపంలో గురువారం బైక్‌పై నుంచి పడి ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. ప్యాపిలికి చెందిన రామాంజనేయులు పని మీద బైక్‌పై గుత్తికి వస్తుండగా బైక్‌కు కుక్క అడ్డురావడంతో అదుపు తప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గార్లదిన్నె: ఇల్లూరులో 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాలు.. శింగనమల మండలం నాగులగుడ్డంతండాకు చెందిన ప్రేమచంద్ర నాయక్, తులసీనాయక్ బైక్‌పై పామిడికి వెళ్లి వస్తుండగా కుక్క అడ్డు రావడంతో కిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు 108లో అనంతపురం తరలించారు.

రైతుల సంక్షేమానికి కృషి

శింగనమల: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి తెలిపారు. గురువారం కల్లుమడి గ్రామంలో రూ.15 లక్షలతో రైతు మిత్ర నూతన గోడౌన్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు కొండయ్య, భాస్కర్‌రెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

గుంతకల్లు రూరల్: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం పట్టుకుని ఆటో డ్రైవర్ సుంకేనాయక్‌పై కేసు నమోదు చేసినట్లు సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి తెలిపారు. విజిలెన్స్ అధికారి సాయిప్రసాద్, సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

నాటుసారా విక్రేత అరెస్ట్

గుత్తి రూరల్: రజాపురం నాటుసారా విక్రయిస్తున్న కృష్ణమనాయుడు అనే వ్యక్తిని సెబ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుడి ఇంట్లో దాచిన 5 లీటర్ల సాటుసారా స్వాధీనం చేసుకున్నారు.

కంటి వైద్యశిబిరం

పామిడి: స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మంటపంలో గురువారం పామిడి లయన్స్‌క్లబ్, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరానికి జరిగింది. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు మనిషా 150 మందికి పరీక్షలు నిర్వహించారు. అందులో 78 మందిని శస్త్ర చికిత్సకు ఎంపికచేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షుడు పీసే జయరాంరావు, కార్యదర్శి రఘువీర్, జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్ జమీర్, శివప్రకాష్, డైరెక్టర్లు పీసే సహాస్‌కుమార్, కిరణ్, సురేష్ బాబు, కవి నారాయణమూర్తి పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి ఎంప్లాయిస్ సంఘ్ మద్దతు

గుంతకల్లు: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని రైల్వే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి స్థానిక డీజిల్ షెడ్‌వద్ద దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ (ఈఎస్) డీజిల్ షెడ్ బ్రాంచ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డీజిల్ షెడ్ బ్రాంచ్ చైర్మన్ శివప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్ కార్మికుల హక్కు అన్నారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్‌ని పునరుద్ధరించాలన్నారు. ఎంప్లాయిస్ సంఘ్ డీజిల్ షెడ్ బ్రాంచ్ నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, జాకీర్, గోపి, మల్లేష్, ఖలీల్ ఉన్నారు.

అన్ని వర్గాలకూ న్యాయం



సమస్యలు తెలుసుకుంటున్న హర్షవర్ధరెడ్డి

యాడికి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చిక్కేపల్లెలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉంటే తమ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు నడుచుకుంటూ వస్తాయన్నారు. ఏదో ఒక పథకం ద్వారా గ్రామంలో గత నాలుగేళ్లలో ప్రతి ఇంటింటికీ రూ.50 వేల నుంచి రూ.5లక్షల వరకూ లబ్ధి చేకూరిందన్నారు. సర్పంచు నాగలక్షుమ్మ, ఎంపీటీసీ గోవిందమ్మ, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత భోగాతి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నప్ప, సీజేఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్, హరీష్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, నారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, సాంబశివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి పాలిటెక్నిక్ ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్

గుంతకల్లుటౌన్: పాత భ్రమరాంబిక కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరదలచిన విద్యార్థులు ఈ నెల 11 నుంచి 14వ తేదీలోపు వెబ్ ఆప్షన్స్(జీటీకేఎల్) ఎంపిక చేసుకోవాలని కళాశాల ఓఎస్‌డీ డాక్టర్ ఆర్.ధీరేంద్ర బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కళాశాలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మోటార్ వెహికల్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాలీసెట్ వెబ్‌సైట్ (హెచ్‌టీటీపీ:// ఏపీ పాలీసెట్.ఎన్ఐసీ.ఇన్)లో వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవాలని తెలిపారు. గుంతకల్లు కళాశాల కోడ్ 'జీటీకేఎల్' అని ఆయన పేర్కొన్నారు. వివరాలకు 8074645615 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



గుత్తిలో విద్యార్థినితో ఆల్బెండజోల్ మాత్ర మింగిస్తున్న దృశ్యం



విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న జెడ్పీటీసీ భాస్కర్

గుత్తి: నులిపురుగుల నివారణతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి విష్ణుమూర్తి, జిల్లాధికారి డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ ఎల్లారాముడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో, అదే విధంగా గుత్తి ఆర్ఎస్‌లోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ భ్రమరాంబ, హెచ్‌ఎం ఉషా, ఉపాధ్యాయులు, వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గార్లదిన్నె జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షమీన్‌తాజ్,ఎంపీడీఓ తేజోత్స్న, పీహెచ్‌సీ డాక్టర్లు గౌతమి, దిలీప్‌కుమార్, ఎంఈఓ తార చంద్రనాయక్, వెంకటరమణనాయక్, హెచ్‌ఎం సుంకన్న, సీహెచ్‌ఓ లోక్‌నాథ్ పాల్గొన్నారు.

నార్పల: నార్పల, బి.పప్పూరు పీహెచ్‌సీ పరిధితోని 11,275 మంది చిన్నారులకు వైద్యాధికారులు గురువారం అల్బెండజోల్ మాత్రలు వేశారు. వైద్యాధికారులు ప్రవీణ్, రవిశంకర్, ఎంపీహెచ్ఓ మల్లికార్జున, సూపర్‌వైజర్లు అక్కులప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

శింగనమల: విద్యార్థులు ఆల్‌బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగులను నివారించవచ్చునని జెడ్పీటీసీ నీలం భాస్కర్అన్నారు. గురువారం కొర్రపాడు ఎస్సీ బాలికల గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కొర్రపాడు పీహెచ్‌సీ డాక్టర్ శ్రీహర్ష, హెచ్‌ఈ పర్వీన్ పాల్గొన్నారు.

యాడికి: యాడికి పీహెచ్‌సీ పరిధిలో 6,969 మంది, రాయలచెరువు పీహెచ్‌సీ పరిధిలోని 5,560 మంది పిల్లలకు గురువారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ దేవరాజన్ తెలిపారు.

పామిడి: కేజీబీవీ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీని జిల్లా మలేరియా అధికారి డీ ఓబులు ప్రారంభించారు. మండలవ్యాప్తంగా 10,930 మంది విద్యార్థులకు మాత్రల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎద్దులపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్, ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి, ఎంపీహెచ్‌ఈఓ శ్రీధర్, ఏఎంఓ సత్యనారాయణ పాల్గొన్నారు.